

మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

PND 24NEWS

శనివారం 3 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

రెడ్ క్రాస్ ద్వారా మరింత సేవలందించాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

ఆపదలో ఉన్న వారికి రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మరింత సేవలందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఇటీవల రెడ్ క్రాస్ సొసైటీ సూర్యాపేట జిల్లా వైస్ చైర్మన్ గా ఎన్నికైన సమాజ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులు బండారు రాజా ను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారు రాజా పార్టీలకతీతంగా , సంఘాల కచ్చితంగా సమాజ సేవలో ముందు ఉంటారని కొనియాడారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తుంటారని కొనియాడారు. వాసవి క్లబ్, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘాల్లో వారు చేసిన సేవలకు గాను ఎన్నో ఎన్నో



పదవులు అధిరోహించి వన్నెతెచ్చారని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో నిత్యం రక్తము అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలిపెద్ది సుధాకర్ రెడ్డి, పోతురాజు నర్సయ్య,పొలిశెట్టి శ్రీనివాస్,మంచాల శ్యాం కుమార్, పూసపల్లి వెంకన్న,దీకొండ మహేష్, సామ సవేందర్ రెడ్డి,పోగుల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, తన్నీరు రమేష్, కొప్పుల కిరణ్, రఘువీర్, గంపల సాల్మన్ ,గంగాధర సురేష్ కుమార్ ,పొడిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి ఈనెల 31తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహి ంచరాదని మరియు నన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయు ధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూ హం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవు అని సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.

గాంధీ జయంతి సందర్భంగా ఆర్య వైశ్య సరస్వతి పుత్రునికి ఆర్థిక సహకారం



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా వారి వారసుడు సరస్వతీ పుత్రుడు బీటెక్ చదువుతున్న మొదటి సంవత్సరం బుస్స జ్ఞానసాయి హాస్టల్ ఫీజు నిమిత్తం సూర్యాపేట ఆర్య వైశ్య మిత్రుల ఆధ్వర్యంలో రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం శుక్రవారం ఎంజీ రోడ్డు లోని గాంధీ విగ్రహం వద్ద వారి తండ్రి బుస్స వీర కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య మిత్ర మండలి సభ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు,కలకోట లక్ష్మయ్య , బచ్చు పురుషోత్తం లు మాట్లాడుతూ సూర్యాపేట మిత్రుల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులు గా పేద ఆర్యవైశ్యుల సహాయం కొరకు కొంత మంది మిత్రుల ద్వారా సేకరించి అందజేసినట్లు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా, పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు మా వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బుస్స జ్ఞానసాయి హాస్టల్ ఫీజు నిమిత్తం సహకరించిన తప్పీ గాంధీ, యామా ప్రభాకర్, సింగిరి కొండ ప్రదీప్, యామా దయాకర్, గజ్జి నవీన్, గుడిపాటి అంజయ్య, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా ఉపేందర్, మామిడి నాగ వెంకట హరీష్, మనసాని నాగేశ్వరరావు, కలకోటి నరసయ్య లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మిత్రులు కుక్కడపు శ్రీనివాస్, వంగవీటి రమేష్, ఉప్పలంచు కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని వారసులుగా వారి అడుగుజాడల్లో నడవాలి





భానుపురి /సూర్యాపేట టౌన్

జాతిపిత మహాత్ముని వారసులగా వారు చూపిన అడుగుజాడల్లో నడవాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే దీక్షగా పనిచేశారని కొనియాడారు. అహింసా మార్గంలో ప్రజలను చైతన్య వంతులు చేసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశం నుండి ప్రారద్రోలుటకు ఎంతో కృషి చేశారని తెలిపారు. నేటి యువత వారు చూపిన శాంతియుత మార్గంలో పయ నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్, ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ సలహాదారులు గోపారపు రాజు, నూనె యుగంధర్ , బచ్చు జగన్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథం ఉచిత సేవలు ప్రారంభం

భానుపురి /సూర్యాపేట టౌన్

గాంధీ జయంతి సందర్భంగా అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఎస్.కె.ఆర్. కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథం ఉచిత సేవలను ఎస్.కె.ఆర్. కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంకినేని కృష్ణారావు వైకుంఠ రథం ఉచిత సేవలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం ఉచిత సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. సూర్యాపేట పట్టణంతో పాటు అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైకుంఠ రథం సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా విద్య, వైద్యం, క్రీడలు,



సాంస్కృతిక, పర్యావరణం, సామాజిక రంగాలలో అక్షర ఫౌండేషన్ విశేష సేవలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న తీరు అభినందనీయమని శ్రీ సంకినేని కృష్ణారావు గారు పేర్కొన్నారు. సమాజ సేవలో అక్షర ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలకుతమ సంస్థ తరఫున సహకారం అందించడం సంతోషదాయకమన్నారు. ఈ వైకుంఠ రథం కావలసినవారు అక్షర ఫౌండేషన్ కాంటాక్ట్ నెంబర్: 7036259911, 7036259922 సంప్రదించాలని తెలిపారు.

విబిజిరామ్ జి చట్టాన్ని చేయాలి రద్దు చేయాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తెచ్చిన వి బి జి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని పాత చట్టాన్ని యధావిధిగా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తం పిలుపులో భాగంగా సూర్యాపేటజిల్లా కేంద్రాలలో నల్లాల బావి సెంటర్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వామపక్షాల పోరాటాల ఫలితంగా యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని గ్యారెంటీ చేస్తూ తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్రపూరి తంగా రద్దు చేసిందని దీని స్థానంలో వికసిత్ భారత్ జి రామ్ జి చట్టాన్ని తీసుకువ చ్చిందని కొత్తగా తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని యధావిధిగా కొనసాగి ంచాలని డిమాండ్ చేశారు. .



శ్రీ సంతోషిమాత అమ్మవారి విగ్రహం పై దాడి చేసిన దుండగుడి పై చర్యలు తీసుకోవాలి

భానుపురి/సూర్యాపేట కల్చరల్

శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం పీఠాధిపతి విద్యా శంకర భారతి మహా స్వామి వారి ఆధీనం లో ఉన్న హైదరాబాద్ లోని దిల్ సుఖ నగర్ లో శ్రీ సంతోషి మాత దేవాలయం లో గర్భ గుడి లోని శ్రీ సంతోషిమాత అమ్మవారి విగ్రహం పై దాడి చేసిన దుండగుడి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం శ్రీ సంతోషిమాత దేవాలయం లో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం లో జరిగిన దాడి పై ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తూ ముస్లిం మతోన్మాదులు ఏదో ఒక రూపంలో దాడులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది హిందుల మనోభావాలకు దెబ్బ తీసే ఈ చర్యలు మరో సారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, సోమ శ్రీశైలం, పాలవరపు రామ మూర్తి,దేవరశెట్టి సోమయ్య, మహంకాళి సోమయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణ పల్లి దేవి దత్తు,మనోహర్, దేవరశెట్టి శ్రీ కాంత్, తెడ్ల పల్లవి,తల్లాడ కృష్ణమూర్తి ,బచ్చు పురు షోత్తం తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

భానుపురి/మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని డంపింగ్ యార్డును ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ--బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష--నవీన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో చెత్త, వ్యర్థాల నిర్వహణ, పరిసర ప్రాంతాల్లో దుర్గంధం, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో చర్చించారు. నిల్వ ఉన్న చెత్తను త్వరగా ప్రాసెస్ చేసి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. డంపింగ్ యార్డు వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆధునిక వ్యర్థాల నిర్వహణ పద్ధతులు అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, బి యల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై తప్పుడు ప్రచారాలకు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి స్పష్టీకరణ

భానుపురి/సూర్యాపేట టౌన్



నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నా పేరును పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ, కాంగ్రెస్ అభ్యర్థిగా నేను ఎన్నికల బరిలో నిలుస్తు న్నాను.అయితే నా అభ్యర్థిత్వంపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టికెట్ అడగలేదు, ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి సిద్ధంగా లేరు, చేతులెత్తేశారు, యూ టర్న్ తీసుకున్నారు అంటూ ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం.నేను ఎప్పుడూ ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి తప్పుకుంటానని చెప్పలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయ డం నా స్పష్టమైన నిర్ణయం.పార్టీ నాకు అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధ తతో స్వీకరిస్తున్నాను. పట్టభద్రులు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ, ప్రభుత్వం మరియు సంబంధిత వేదికల దృష్టికి తీసుకెళ్లడం నా ప్రధాన లక్ష్యం.నా దీర్ఘకాలిక రాజకీయ లక్ష్యాల గురించి నేను గతంలో చెప్పిన విషయాలను ప్రస్తుత ఎమ్మె ల్సీ ఎన్నికలతో ముడిపెట్టి వక్రీకరించడం సరికాదు. ప్రస్తుతం నా ముందున్న బాధ్యత ఒక్కటే --- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి, పట్టభద్రుల సమస్యలకు బలమైన ప్రాతినిధ్యం వహించడం.ఇక "రెండు సీట్లు రెడ్లకే ఇవ్వడంతో బీసీ వర్గాల్లో ఆగ్రహం వచ్చిందని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థిని మార్చబోతోందని" చేస్తున్న ప్రచారానికి కూడా ఎలాంటి ఆధారం లేదు. సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించే విధంగా ఊహాగానాలను ప్రచారం చేయడం బాధ్యతారా హిత్యం.కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నేను ఎన్నికల బరిలో ఉన్నాను. పట్టభద్రుల ఆశీస్సులతో ముందుకు సాగుతాను.ప్రచారం చేసేవారు ఏం చెప్పినా, నా వైఖరి స్పష్టమైనది కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. పట్టభద్రుల సమస్యల కోసం పోరాడుతాను. ప్రజల తీర్పును గౌరవిస్తాను.

మహాత్మ గాంధీ మార్గం లో బుల్లెట్ ట్రైన్ సాధించి తీరుతాము

భానుపురి/సూర్యాపేట టౌన్



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లో బుల్లెట్ ట్రైన్ సాధన కొరకు చేస్తున్న పోరాటం లో భాగంగా 50వ రోజు రిలే నిరాహార దీక్ష ను శుక్రవారం గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష గా నిర్వహించారు. బుల్లెట్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్షకు పట్టణంలోని సంఘాలు సంఘీభావం తెలిపాయి. గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సుమారు 70 మందితో విగ్రహం పక్కన రోడ్డుపై 30 నిమిషాలు మౌన దీక్ష చేశారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 50వ రోజు మౌన దీక్ష కార్యక్రమం దిగ్విజయం గా జరిగింది. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో అఖిల పక్షాల నాయకులు,ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ సూర్యాపేట మీదుగా కొనసాగించాలంటూ బుల్లెట్ ట్రైన్ సాధన కొరకు జరుగుతున్న ఉద్యమం 50 రోజులు పూర్తి చేసుకున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరించడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రజా ఆకాంక్షలకు ఉద్యమాలకు పుట్టినిల్లు లాంటి సూర్యాపేట కే అన్యాయం చేస్తే

-దేశ స్వతంత్ర ఉద్యమం,

తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమ నాయకులు ధర్మబిక్షం, బి ఎన్ రెడ్డి, మల్లు స్వరాజ్యం,చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య,మారోజు వీరన్న ల స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు, స్వతంత్ర, తెలంగాణ ఉద్యమ పోరాటానికి ఏ విధంగా శ్రమిశే చామో అదే తరహాలో రెట్టింపు ఉత్సహం తో వెనుకడు గు వేసే ప్రసక్తే లేదని అఖిల పక్ష నాయకులు ముక్త కంఠం తో ప్రతిఘటించారు. బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహా దేవ్, టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు సంఘాల రాష్ట్ర నాయకులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్య క్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి మాట్లాడారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ మౌన దీక్షకు సంఘీభావం తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి





భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని టి యు డబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శు క్రవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) దేశవ్యాప్త డిమా ండ్ల డే నిర్వహించాలన్న పిలుపుమేరకు ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టి, కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో చేసి, భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు రాసిన వినతి పత్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్క రించ డంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని అవలంబిస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు వర్తింపచేయాలని, హెల్త్ కార్డులు, ఆరోగ్య భద్రత, కల్పించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మం జూరు చేయాలని, రైల్వే పాసులను కూడా యధా విధిగా అమలు చేయాలని, వృత్తిపై ఆధారపడి జీవ నాన్ని కొనసాగి స్తున్న జర్నలిస్టులకు కనీస వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. టి యు డబ్ల్యూ జేఐజే యు సూర్యా పేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు లు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు సమాజంలో రోజురోజుకు గౌరవం లేకుండా పోతుందని, ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, దాడులు నియంత్రణకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మహాత్ముల అడుగుజాడల్లో నడవాలి



భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నరసింహ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం, అహింస, ధర్మం అనే మార్గాలను అనుసరించి దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో ఏకతాటిపై నడిపించి దేశని స్వతంత్రం తేవడంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడని అన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను ఎస్పీ స్మరించుకున్నారు. "జై జవాన్ -- జై కిసాన్" నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రను, దేశాభివృద్ధిలో రైతుల ప్రాధాన్యతను చాటిచెప్పారని అన్నారు. దేశ రక్షణ, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహానుభావులు చూపిన మంచి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎస్పీ సూచించారు. సమాజానికి ఇబ్బందులు కలిగించే నేర ప్రవృత్తి, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే తత్వాన్ని విడనాడి, మంచి వ్యక్తిత్వంతో బాధ్యతా యుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూడ్ డీఎస్పీ నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, జానయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, క్లోజ్ టీం ఇన్స్పెక్టర్ నవీన్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ట్రాన్స్పోర్ట్ ఆర్ఎస్ఐ నరేశ్, ఎస్సైలు సాయిరాం, అన్వర్, అశోక్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ తో పాటు ఆర్మూడ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల బాటలో పయనిద్దాం

భానుపురి/సూర్యాపేట టౌన్



మహాత్ముని అహింసా మార్గమే జగత్తుకు శరణ్యం భారతదేశ సార్వభౌమాధికారానికి, సాంస్కృతిక వైభవా నికి మూలస్తంభాలుగా నిలిచిన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల ఆదర్శాలు ఎప్పటికీ ఆచరణీ యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి, ఘన నివాళు లు అర్పించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యగ్రహం అనే ఆయుధాల ద్వారా గాంధీజీ ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. ఉప్పు సత్యా గ్రహం వంటి చిన్న పిలుపుతో దేశ ప్రజలందరినీ ఏకం చేసిన మహాత్ముని మార్గదర్శకత్వం ఎనలేనిదని కొనియాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే బలమైన భారత్ సాధ్యమ వుతుందన్న గాంధీజీ ఆకాంక్షను నెరవే ర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ రక్షణ, ఆహార భద్రతలో రైతులు, సైనికుల పాత్రను గుర్తించి 'జై జవాన్ - జై కిసాన్' నినాదాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మర ణీయమని కొనియాడారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ధైర్యంతో దేశాన్ని నడిపి ంచిన శాస్త్రి జీవితం నవతరానికి స్ఫూర్తిదా యకమని స్పష్టం చేశారు. ఈ మహానా యకుల ఆదర్శాలను భావిత రాలకు అందిస్తూ, వారు చూపిన బాటలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డిఎంహెచ్ఓ వెంకట రమణ, ఈ డి ఎస్ సి కార్పొ రేషన్ రాగి ఉపేందర్ రావు, ఆడిట్ ఆఫీసర్ శ్యామ్సుందర్ ప్రసాద్, డిసిఓ శ్రీరామ్, డిఎం సివిల్ సప్లైస్ శ్రీధర్‌రెడ్డి, డిబిసిడిఓ విశాల్, ఏడి ఫిషరీస్ ఆంజనేయ శర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకలు

భానుపురి/ వనపర్తి



మహాత్మా గాంధీ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా శ్రీ వాసవి సేవా సమితి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి మహిళా అధ్యక్షురాలు కొండూరు దివ్య నవీన్ శ్వేతా కళ్యాణ్ పిన్నం వసంతా నరేందర్ సునీత స్వామి వరలక్ష్మి పట్టణ అధ్యక్షుడు మారం గోవిందు గుప్తా కటకం సాయి ఆకుతోట రాఘవేందర్ మనీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు కొండూరు దివ్య మాట్లాడుతూ త్వరలోనే మిగతా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేస్తున్నట్టు తెలిపారు.

